మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించండి

### ఎమ్మెల్యే జిఎంఆర్ కు వినతిపత్రం అందించిన బీరంగూడ వాసులు

**అమీన్‌పూర్, జనవరి 17, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం బీరంగూడ ప్రాంతానికి చెందిన పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేగూడెం మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ ప్రాంతంలో ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 993 ప్రభుత్వ సర్వే నంబర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిని కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, ఎల్ల రమేష్, ఆదెల్లి రవీందర్, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ వయస్సు పెంపు ఆలోచన విరమించుకోవాలి

**జగదేవ్‌పూర్, జనవరి 17 (ప్రభాతవార్త):** ప్రభుత్వ ఉద్యోగుల విరమణ వయస్సును పెంచే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఎఫ్‌టిపి వ్యవస్థాపకులు కుకునూరి శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయం వల్ల ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందక నష్టపోయారని, అదేవిధంగా వయస్సు పైబడి ఉద్యోగం చేయలేక ఉద్యోగస్తులు అవస్తలు పడుతుంటే ప్రభుత్వాలు ఉద్యోగ విరమణ వయస్సును పెంచుతూపోవడం వల్ల ఉద్యోగులకు, నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం 58 సంవత్సరాల వయస్సు ఉన్న పదవీవిరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచగా ప్రస్తుత ప్రభుత్వం 61 నుంచి 63 సంవత్సరాలకు పెంచుతామనే ఆలోచన సబబుకాదని అన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో నిరాశే ఎదురవుతుందని, ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు నిరుద్యోగులకు శాపంగా మారుతున్నాయని, ప్రగతిఅంటే విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధి, ఉద్యోగ కల్పన, సంపద సృష్టి వంటి సదుపాయాలు కల్పించాలన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

### ప్రభుత్వ సంక్షేమ పథకాల

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**చౌటకూరు, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు(రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) అర్హులైనవారికి లబ్ధిచేకూరేలా అధికారులు చేపడుతున్న సర్వే(వెరిఫికేషన్) పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శుక్రవారం మండలంలోని సుల్తాన్‌పూర్, సరాఫ్‌పల్లి గ్రామాలను సందర్శించి గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. సర్వేలో తప్పులు దొర్లకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలన్నారు. ఆయా గ్రామాల్లో కలెక్టర్ స్వయంగా పలువురు ఇళ్లకు చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వేలో ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులను భాగస్వామ్యం చేసుకుని సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్వేలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అందోల్ ఆర్‌డిఓ పాండు, తహసీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించిన కలెక్టర్



రామునిపట్లలో సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ మను చౌదరి

**చిన్నకోడూరు, జనవరి 17, ప్రభాతవార్త :** మండలపరిధిలోని రామునిపట్ల, నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లపై జరుగుతుననఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫీల్డ్‌లో జరుగుతున్న సర్వే వివరాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ డ్రాఫ్ట్ వివరాలను తయారు చేసుకునే ప్రక్రియ ఈనెల 16 నుంచి 20 వరకు పూర్తి చేస్తామన్నారు. 21 నుంచి 24 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, మున్సిపాలిటీలో వార్డుసభలు ఏర్పాటు చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ డ్రాఫ్ట్ లిస్ట్ అందరి సమక్షంలో చర్చించినతర్వాత పథకాలను అసలైన లబ్ధిదారులు, అర్హతలు వంటి విషయాలను ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర స్థాయికి బదిలీ చేస్తామన్నారు. 26న అందరి సమక్షంలో లబ్ధిదారులకు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ దయనంద్, ఎంపిడిఓలు తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ సర్వేలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



సర్వే నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)అబ్దుల్ హమీద్

**ధూళిమిట్ట, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు రైతుభరోసా పంట పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ పథకాలను ప్రారంభించేందుకు సిద్ధమైన నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి అధికారులు ఫీల్డ్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని జాలపల్లి గ్రామంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్‌హమీద్ సర్వేను పరిశీలించారు. అనంతరం అధికారులకు సర్వేలో భాగంగా తగు సూచనలు చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ సింహాచలం మధుసూదన్, అగ్రికల్చర్ ఏఓ అఫ్రోజ్, ఆర్ఐ బి.రవీందర్, రెవెన్యూ అధికారులు, ఏఈవోలు రాధిక, అనూష, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్, మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ పాల్గొన్నారు.

## సర్వేలో పొరపాట్లకు తావివ్వకూడదు

**చిన్నశంకరంపేట, జనవరి 16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న నాలుగు పథకాల సర్వేలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో నిర్వహిస్తున్నసర్వేను ఆయన పరిశీలించారు. సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పేదలుగా గుర్తించినవారికి ప్రధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో దామోదర్, ఈవో ప్రదిప్ ఉన్నారు.



చిన్నశంకరంపేటలో సర్వే సరళిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నగేష్

# కందులకు ప్రభుత్వ మద్దతు ధర రూ.7,550

### ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

**సిద్ధిపేట, ప్రభాతవార్త, ప్రతినిధి:** కందులకు ప్రభుత్వం మద్దతు ధర రూ.7550 చెల్లిస్తుందని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం నాఫెడ్, మార్కుఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వడ్ల కొనుగోలు చేసిన వెంటనే 48 గంటల్లో డబ్బులు చెల్లించడం జరిగిందని చెప్పారు. సన్న వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లించామని గుర్తు చేశారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా రూ.12 వేలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని ఉపాధి కూలీలకు రూ.12వేలు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని,ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్‌కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ సర్కారు హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.రేషన్‌కార్డులలో పేర్లు మార్పు కూడా చేసుకోవచ్చునని తెలిపారు. కార్డు లేని ప్రతి పేద కుటుంబానికి రేషన్‌కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవడం జరిగిందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. త్వరలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిద్ధిపేటలో పర్యటించి ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, జిల్లా గంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, డాక్టర్ సూర్యచంద్ర వర్మ, ఎం.డి.ఇమామ్(అత్తు), సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు

### గ్రామసభలలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలి

### టెలికాన్ఫరెన్స్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు 4 విషయాలలో ప్రజలను మోసం చేస్తుందని గ్రామసభలలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన సిద్దిపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతగానీ హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచిపోతున్నా ఆరు గ్యారెంటీలను పట్టించుకోవడం లేదన్నారు. అత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల విషయంలో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. అర్హులైన వారిని గుర్తించేది..గ్రామ సచివాలయం సభల్లోన..హైదారాబాద్ సచివాలయంలోన అని ప్రశ్నించారు. కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే 6 లక్షల కూలీలకే ఆత్మీయ భరోసా వర్తింపజేస్తుందన్నారు. కోతలు లేకుండా రైతు కూలీలందరికీ 12 వేలు ఇవ్వాలని అర్హులైన రైతుల పక్షన నిబడాలన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామ సభలలో పార్టీ శ్రేణులు పాల్గొని నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

# బిలాదాఖలు భూములు గిరిజనులకు దక్కాలి

### -రాత్రికి రాత్రి గోడలు నిర్మించడం చట్టవిరుద్ధం.. గిరిజనులతో కలిసి నిరసన తెలిపిన ఎంపి రఘునందన్‌రావు



రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**రామచంద్రాపురం, జనవరి 17, ప్రభాతవార్త:** బిలాదాఖలు భూములు గిరిజనులకు దక్కడమే న్యాయం అని మెదక్ బిజెపి ఎంపి, ప్రముఖ న్యాయవాది రఘునందన్‌రావు అన్నారు.శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల తండాలో బిలాదాఖలు భూములను ఎంపి రఘునందన్‌రావు పరిశీలించి గిరిజనులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ గిరిజనులకు భూములు దక్కకుండా రాత్రికి రాత్రి గోడలు నిర్మిస్తున్న శక్తులపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.సదరు భూములను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ సిహెచ్ చెన్నూరి రూపేష్ వచ్చి పరిశీలించే వరకు పోరాటం ఆగదని చెప్పారు. వెలిమెలలోని సర్వే నంబర్ 434లోని మిగులు భూములలో ఇచ్చిన అక్రమ పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఇచ్చిన పట్టాలను మార్చేసి బడా బాబులకు కట్టబెట్టడం దారుణం అని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 434లో 9వ తారీఖున లేని గోడలు సంక్రాంతి సెలవుల తర్వాత ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అక్రమంగా నిర్మించిన గోడలను తొలగించాని హెచ్చరించారు.బడాబాబులకు ధారాదత్తం చేసి దొంగ సర్టిఫికెట్లను అధికారులు వెంటనే రద్దు చేయాలని హితవు పలికారు. హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా పోలీసుల సహకారంతో రాత్రికి రాత్రి వివాదాస్పద భూముల్లో ప్రహరీగోడలు నిర్మించడం చట్టవిరుద్ధమన్న విషయం పోలీసులకు, రెవెన్యూ అధికారులకు తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సదరు భూములపై పూర్తి వివరాలు అందించకుండా డిజిపి, ఇంటెలిజెన్స్ ఐజీలు అక్రమార్కులకు వంత పాడటం సరికాదన్నారు. 80 సంవత్సరాలుగా పంటలను సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలిచ్చే వరకు నిరసన కొనసాగుతుందన్నారు. అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలను రెండు రోజుల్లో తొలగించకుంటే నిరవధిక నిరసనకు పూనుకుంటామని హెచ్చరించారు. 2 వేల కోట్ల కుంభకోణం వెనుక ఉన్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపి రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.

# సర్వేను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



ఎల్గోయిలో సర్వేను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్

**ఝరాసంగం, జనవరి 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలేపల్లి, ఎల్గోయి కొల్లూరు, దేవరంపల్లి, చీలమామిడి, గుంతమర్పల్లి సంఘం(కె), బిడెకన్న గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను శుక్రవారం ట్రైనీ కలెక్టర్ మనోజ్ ప్రారంభించారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మనోజ్ ఆదేశించారు. అర్హులైన రైతులందరికి రైతు భరోసా అందేలా చూడాలని అధికారులకు మనోజ్ సూచించారు. ఎల్గోయి గ్రామంలో నిర్వహించిన సర్వేను వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, సర్వేయర్ నర్సింలు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రామారావు, శివకుమార్, ఏఈఓ సుకుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీలు

**చిన్నశంకరంపేట, జనవరి 16,ప్రభాతవార్త:** మండల పరిధి గజగట్లపల్లిలో రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడా పోటీలు శుక్రవారం ముగిసాయి. కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించగా కబడ్డీ టీం విన్నర్ రాహుల్ టీంకు రూ.9వేలు,కబడ్డీ వాలీబాల్ రన్నర్‌గా నిలిచిన బాబు శ్రీకాంత్ టీమ్‌లకు 2 వేల నగదు పురస్కారాన్ని అందించారు. విజేతలకు మాజీ సర్పంచ్ మీనా నాయకులు రవీందర్ సత్యగౌడ్, దశరథం, వెంకన్నబాబు తదితరులు బహుమతులను ఈ కార్యక్రమంలో శేఖం,శంకర్ సురేష్, యాదగిరి, రాజాగౌడ్, అంజి, భూషణం తదితరులు ఉన్నారు. నిర్వాహకులు కరుణాకర్ తుమ్మల శ్రీకాంత్‌లను గ్రామస్తులు అభినందించారు.



సాగుకు యోగ్యంకాని భూములను పరిశీలిస్తున్న జెడ్పి సీఈఓ రమేష్

# సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా

**జగదేవ్‌పూర్, జనవరి 17 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం సాగుకు యోగ్యమైన భూములకే ఇవ్వనుందని సిద్దిపేట జిల్లా పరిషత్ సీఈఓ రమేష్ అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల సర్వే నిర్వహించగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతుభరోసా పథకం అమలు చేయనున్నందున భూభారతి పోర్టల్‌లోని సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించిందని, గ్రామాల్లో అధికారులు విధిగా లేఅవుట్‌లు, రోడ్లు, పరిశ్రమల స్థాపన, రాళ్ళు రప్పలతో నిండిన సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు. రెవెన్యూశాఖ సిబ్బంది గ్రామాల వారీగా గుర్తించిన రైతు భరోసా లబ్ధిదారుల వివరాలు గ్రామ సభలో ఆమోదం పొందిన తర్వాత సాగుకు యోగ్యంకాని భూములకు రైతు భరోసా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2022-23, 2023-24 వార్షిక పరిపాలనకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.యాదగిరి, తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజా మొయినొద్దీన్, మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, మండల సర్వేయర్ నవీన్, వ్యవసాయ విస్తరణాధికారి సమత, రికార్డు అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**గుమ్మడిదల, జనవరి 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రూ.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకతతో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సురభి నాగేంద్రగౌడ్, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సద్ది విజయ భాస్కర్‌రెడ్డి, నక్క వెంకటేశంగౌడ్, చిమ్ముల నరసింహారెడ్డి, సంజీవ రెడ్డి, జైపాల్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**చిన్నశంకరంపేట, జనవరి 16,ప్రభాతవార్త:** మండల పరిధి జంగారెడ్డి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూపాల్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం నాడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. అలాగే చందాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు దుర్గపతి నాయనమ్మ శివమ్మ,చిన్న గౌడ్ తల్లి దుర్గమ్మలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న పద్మా రెడ్డి బాధిత కుటుంబాలని పరామర్శించారు. ఆమెవెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు,యాదగిరి, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుంటలో పడి యువకుడు మృతి

**టేక్మాల్, జనవరి 17 ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హసన్ మహ్మద్‌పల్లి గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... హసన్ మహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన అనిల్(25) కూలీ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.భార్య రాధ నెలరోజుల క్రితం గొడవపడి తల్లిగారి ఇంటికి వెళ్లిపోవ డం జరిగిందన్నారు. అనీల్ రాత్రిపూట కాలకృత్యాలకు వెళ్లిన కొడుకు ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన తల్లి, బంధువులు చుట్టుపక్కల వెతుకుతుండగా చెరువుదగ్గరకు వెళ్లి చూడగా మొబైల్‌ఫోన్ (పర్సు) కనపడడంతో గ్రామస్థులకు తెలుపగా చెరువులో వెతికారు. అనిల్ చనిపోయి మృతదేహం గ్రామస్థులకు కనిపించినట్లు చెప్పారు. చెరువు వద్దకు వెళ్ల గా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయినట్లు తెలిపారు. తల్లి దుర్గమ్మ ఫిర్యాదు మేరకు ఏఎస్సై తుక్కయ్య కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బైకుపై నుంచి పడి ముగ్గురికి తీవ్రగాయాలు

**జోగిపేట, జనవరి 17, ప్రభాతవార్త:**

**జోగిపేట, జనవరి 17 ప్రభాతవార్త :** బైక్ అదుపుతప్పి కిందపడడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలపరిధిలోని తాలెల్మ శివారులో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కిచ్చనపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, నరేష్, మహేష్ తాలెల్మ గ్రామానికి వెళ్లి మధ్యాహ్నం తిరిగివస్తుండగా తాలెల్మ గ్రామ శివారులోని మూలమలుపులో బైకు అదుపు తప్పి కిందపడిపోయారు. దీంతో సుధాకర్ కాలు విరగగా, నరేష్ తలకు గాయమైంది. మహేష్‌కు మామూలు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న జోగిపేట సిఐ అనిల్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని 108కు సమాచారం అందించటంతో వారు ప్రమాదం జరిగిన చోటుకు చేరుకుని క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో సుధాకర్‌ను సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మిగిలిన ఇద్దరికి జోగిపేటలోనే చికిత్స అందచేస్తున్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

### -రూ.15వేల నగదు, మూడు సెల్‌ఫోన్‌ల స్వాధీనం

**గజ్వేల్, జనవరి 17 (ప్రభాతవార్త):** పట్టణంలోని ఎరుకల కాలనీలో కొంత మంది పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో శుక్రవారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్‌చేశారు. పేకాట ఆడుతున్నవారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా ఇద్దరు పరారైనట్లు పోలీసులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారి నుండి రూ.15వేల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో, ఫాంహౌజ్‌లలో, ఇళ్లలో, బహిరంగ ప్రదేశాలలో పేకాట, జూదం మరే ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బెంగళూరులో టెక్కీ మృతి

**చిన్నశంకరంపేట, జనవరి 16,ప్రభాతవార్త:** బెంగళూరులో టెక్కి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఆగమయ్య, సుగుణలకు యాదగిరి, మహేష్ ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు యాదగిరి(39) బెంగళూరులో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్నాడు. కాగా గురువారం రాత్రి అస్వస్థతకు గురికాగా కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 3 గంటలకు మృతి చెందాడు. కాగా మృతుడు యాదగిరి భార్య మున్ని, 12 సంవత్సరాలోపున్న సాహితి,మణిలు ఉన్నారు. కాగా చెతికందిన కొడుకు మృతి చెందడంతో తల్లితండ్రులు రోదిస్తున్న తీరు అక్కడున్నవారిని కలిచి వెసింది.

# ఖాతాదారుల సొమ్ముకు బాధ్యత బ్యాంకర్లదే

### హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్



అధికారులతో మాట్లాడుతున్న ఎసిపి వాసాల సతీష్

**హుస్నాబాద్ రూరల్, జనవరి 17,ప్రభాతవార్త** బ్యాంకులలో ఖాతాలు కలిగిన వినియోగదారుల సొమ్మును కాపాడవల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఎసిపి వాసాల సతీష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో బ్యాంకు మేనేజర్లు, ఫైనాన్సర్లతో అంతర్గత, ఏటిఎంలలో భద్రత, సిసి కెమెరాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులలో ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని,సెక్యూరిటీ గార్డ్స్ లేని బ్యాంకర్లు వెంటనే సెక్యూరిటీ నియమించుకోవాలన్నారు. బ్యాంకులలో ఎలాంటి సంఘటన జరిగినా అలారం వచ్చే విధంగా సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, బ్యాంకులలో ఎవైనా సంఘటనలు జరిగితే విచారణకు వచ్చే అధికారులకు సహకరించాలని,ప్రజలు దాచుకున్న డబ్బు, బంగారం, కాపాడేందుకు సమన్వయంతో విధులు నిర్వహించి కాపాడాలని సూచించారు.బ్యాంకులలో ఉన్న కిటికీలు, స్ట్రాంగ్‌రూంల పనితీరు కనీసం 15 రోజులకు ఒక్కసారైనా తనిఖీలు చేయాలన్నారు. బ్యాంకుల వద్ద రోడ్లు ఏర్పడే విధంగా సిసి కెమెరాలు అమర్చాలని, ప్రతీ బ్యాంకు మేనేజరు వద్ద స్థానిక ఎస్ఐల నంబర్లు ఉంచుకోవాలని చెప్పారు. మెయిన్ బ్రాంచ్ నుంచి బ్రాంచ్‌లకు డబ్బులు తరలించే సమయంలో ఎస్కార్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బ్యాంకులలో జరుగుతున్న సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, పోలీస్ పోర్టల్ ఏ విధంగా పనిచేస్తుందని, బ్యాంకుల నుండి ఏ విధంగా ఫిజింగ్ అవుతున్నాయి, ఎలాంటి బ్యాంకులకు అవుతున్నాయి ఆపి అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండ్ర శ్రీనివాస్, ఎస్ఐ తోట మహేష్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసిలకు సముచిత స్థానం కల్పించడం హర్షణీయం

### రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లానర్సింహ్మారెడ్డి

**మహేశ్వరం, జనవరి 17 ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా బీసీలకు సముచితస్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానిక శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చీఫ్‌విఫ్ చైర్మన్ పట్నం మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యేలు ప్రకాష్‌గౌడ్, కాలె యాదయ్య, శ్రీహరి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలతో కలిసి తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాల తరువాత పాలక మండలిని నియమించడమే కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్‌గా బీసీ బిడ్డలను నియమిండంచడం హర్షించదగ్గ విషయమన్నారు. మార్కెట్ వచ్చే పేద రైతులకు మార్కెట్ కమిటీ సొంత లాభాలతో మధ్యాహ్నం భోజనం కల్పించేందుకు కృషిచేస్తామన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం : లీలాలక్ష్మారెడ్డి

**కడ్తాల్, జనవరి 17, ప్రభాతవార్త :** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, సిసిఆర్టి/డిఆర్పిలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ విద్యా సదస్సు ఎర్త్ అండ్ కల్చర్ భూమి, సంస్కృతి అనే అంశం మీద శుక్రవారం రెండవ రోజు కార్యక్రమం శ్రీమతి లీలా లక్ష్మా రెడ్డి, అధ్యక్ష తన జరిగింది. అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈరోజుల్లో రిక్వెస్ట్ పర్యావరణ పరిరక్షణ మానవత విలువలు చాలా అవసరమని, సమాజము, దేశము, ప్రపంచము శాంతియుతంగా ఉండాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ భాద్యతగా ఉండాలని సూచించారు. ఎర్త్ కు సంబంధించి ఫారెస్ట్ వాక్ వ్యాల్యూ వాచ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం కార్యక్రమాలు ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి గార్లు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిలో భాగంగా పేరిణి నృత్యం అన్నలదేవి రాజేష్, లాస్య నృత్యం పెరుమాండ్ల వేణుగోపాల్, నాట్యాచార్యులు బోనాల పండుగ, నృత్యము కత్తి స్వరూప రాణి గార్ల బృందము చేత నిర్వహించబడినది. సిజీఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కే లక్ష్మారెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు సిసిఆర్టి డిఆర్పిలు గన్నారం ప్రభాకర్, పంజా రాజమల్లు, వెంకటేశ్వరరావు, నాగరాజు, సిజీఆర్ కార్యాలయ సిబ్బంది అనుదీప్, నగేష్ పాల్గొన్నారు.

## సర్వేలు పరిశీలించిన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**ధారూరు,జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను శుక్రవారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్రతో కలిసి పరిశిలించారు. మండల పరిధిలోని ఎబ్బనూరు రేషన్ కార్డు, ధారూం (రైతు భరోసాలో నిర్వహిస్తున్న సర్వేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వే పారదర్శకంగా నిర్వహిం చాలని, సాగు భూములను గుర్తించాలని, రేషన్ కార్డులు నిజమైన లబ్ధిదారులను ఎంపికయ్యేలా సర్వే ఉండాలని సూచించారు. ఆయనతో పాటు తహసీల్దార్ సాజీద బేగం, నాయబ్ తహసిల్దార్ విజయేందర్, ఏఈఓ సంజీవ్ రాథోడ్, సంతోష్, పంచాయతీ కార్యదర్శి కల్పన, సర్వేయర్‌కు రెవె న్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు

### -గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళి

**వర్గల్, జనవరి 17(ప్రభాతవార్త):** ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్‌లోని మహాత్మగాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. మైనర్ డ్రైవింగ్ చట్టప్రకారం నేరమన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌సిసి కల్నల్ ఆనంద్‌రావు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

**మర్కుక్, జనవరి 17 (ప్రభాతవార్త):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం ఎస్ఐ దామోదర్ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో వాహనదారులకు, ప్రజలకు, యువకులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు.ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలన్నారు. త్రిబుల్‌రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

## ఘనంగా శ్రీశీతలమాత నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే సునీతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త :** శ్రీశీతలమాతా నల్ల పోచమ్మ దేవాలయ 9వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయంలో లక్ష పుష్పార్చన, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను పూజారి హరిప్రసాద్‌శర్మ వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నిర్వాహకులు సునీతారెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. అనంతరం శ్రీమాధవానంద సరస్వతి స్వామిజీ భక్తులకు ప్రవచనాలు ఉద్బోదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దండుదశరథ, చౌటి జగదీశ్వర్, ఎల్లపురం శ్రీనువాస్, కొండి దుర్గేశ్, నాగభూషణం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**వార్షికోత్సవానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు...**

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:** పట్టణంలో శ్రీశీతల మాత నల్ల పోచమ్మ దేవాలయ 9వ వార్షికోత్సవ మహోత్సవంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేవారు. అనంతరం కాంగ్రెస్ నేతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ వార్సికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త,నర్సాపూర్ మాజీఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్‌నాయక్,పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నాయకులు నరేష్, సతీష్,రాజు యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త :** సంగారెడ్డిలో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందకారత్, బీవీ రాఘవులు, జాతీయ నేతలు నాగయ్య, సాయిబాబా తదితరులు హాజరవుతారన్నారు. 25న సంగారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కడారి నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో నాఘభూషణం, శూఖుర్, నర్సింలు, మల్లేశం, ప్రవీణ్, రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌజ్ పరిశీలన

**నాగల్‌గిద్ద, జనవరి 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని శుక్రవారం సంగారెడ్డి జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారి చలపతిరావు పరిశీలించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ప్రత్యేక ఏఈ సతీష్, మాధవరెడ్డి, సత్యనారాయణ గౌడ్, మండల ప్రత్యేక అధికారి బలరాం, ఎంపిడిఓ మహేశ్వర్‌రావు, పంచాయితీ కార్యదర్శి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్‌తో తాగునీటి సమస్య పరిష్కారం

### మున్సిపల్ చైర్మన్ శ్రీదుర్గప్పగారి అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ బోర్‌కు పూజలు చేసి బోర్ వేయడం ప్రారంభించారు. అనంతరం శ్రీదుర్గాప్పగారి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు నూతనంగా బోర్ వేయించడం జరుగుతుందన్నారు. దీంతో వార్డులో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్ గొల్ల రుక్కమ్మ ఆధ్వర్యంలో బర్కత్‌పుర కాలనీ లో నూతన బోరు వేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రణదీప్, రాములు, ఉదయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, జవాన్,ఎల్లం, అశోక్, జేమ్స్, ప్రజలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రమాణస్వీకారం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 17 :** గుడి మల్కాపూర్ మార్కెట్ యార్డు నూతన మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారాత్సవ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల తర్వాత పాలకమండలిని నియమించడమే కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా బీసీలను నియమించడం హర్షించదగ్గ విషయ మని అన్నారు. మార్కెట్‌కు వచ్చే పేద రైతులకు మార్కెట్ కమిటీ సొంత లాభాలతో మధ్యాహ్న భోజనం కల్పించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మె ల్యే ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, గ్రంధాలయ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మాఘమాస సంకష్టహర చతుర్థి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 17 :** షాద్‌నగర్ పట్టణంలోని 20వ వార్డు వినాయక గంజ్‌లో గల గణేష్ దేవాలయంలో సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మాఘమాసం సంకష్టహర చతుర్థి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి రమేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గత 11 సంవత్సరాలుగా సంకష్టహర చతుర్థి పూజలు చేయిస్తున్న మలగారి సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిలాష్, శేరి శ్రీనివాస్ రెడ్డి, అమరలింగేశ్వర ప్రవీణ్, సంగమేష్, శేఖర్ రెడ్డి, శ్రీధర్, రవి, కత్తి శేఖర్, గోపాల్, బిక్కుమల్ల శ్రీకాంత్, ఆలయ ట్రస్టు సభ్యులు శంకర్ లాల్ లాహోటి, మహావీర్, భరత్, ఆలయ పూజారి పండిట్ విష్ణుశర్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంగా మొగిలిగిద్ద!

## 31న వస్తున్న సిఎం రేవంత్‌కు మళ్లీ విన్నపాలు
## బూర్గుల రామకృష్ణారావు తర్వాత మళ్లీ సీఎంగా రేవంత్ రెడ్డి



మొగిలిగిద్దను మండలంగా చేయాలని దీక్షచేస్తున్న గ్రామస్థులు (ఫైల్)




నిరాహారదీక్షలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం (ఫైల్)

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 17 :** మొగిలిగిద్ద గ్రామస్థుల దశాబ్దాల కల నెరవేరడం లేదు. మండల కేంద్రంగా చేయాలని ఆందోళనలు, దీక్షలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చారిత్రక నేపథ్యం ఉన్న గ్రామంపై గత బీఆర్ఎస్ సర్కార్ చిన్నచూపు చూడడంతో విమర్శలు వెల్లువెత్తాయి. షాద్‌నగర్ నియోజకవర్గంలో రాజకీయ లాభం కోసం కొన్నంటిని మండలాలుగా మార్చి అన్ని అర్హతలు ఉన్న గ్రామాలను గత ప్రభుత్వం విస్మరించిందన్న విమర్శలు లేకపోలేవు. అన్ని అర్హతలు ఉన్న మొగిలిగిద్దను మండలం చేసేందుకు గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈసారి పట్టించుకోవాలని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఘన చరిత్ర కలిగిన ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే గ్రామస్థుల చిరకాల కోరిక కలగానే మిగిలిపోతుంది. దశాబ్దాలుగా ఉన్న డిమాండ్ ఇప్పటికీ నెరవేరడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. నిజాం నవాబులకు, రజాకర్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వీరోచితంగా పోరాడిన తుర్రెబాజ్‌ఖాన్ వారి నుండి తప్పించుకునే క్రమంలో మద్రాస్‌కు వెళ్తూ మార్గమధ్యంలో మొగిలిగిద్ద గ్రామంలో ఆశ్రయం పొందారు. సమాచారం తెలుసుకున్న నిజాం నవాబులు ఆయనను మొగిలిగిద్ద గ్రామం నుండి పట్టుకెళ్లి హైదరాబాద్ వద్ద చంపేశారు. దాంతో అప్రమత్తమైన నవాబులు మొగిలిగిద్దలో తమకు వ్యతిరేకంగా కార్యకలాపాలు జరగకుండా మొదట



సీఎం రేవంత్ రెడ్డిని మొగిలిగిద్ద గ్రామానికి ఆహ్వానిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్ (ఫైల్)

పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. సమాచార వ్యవస్థ కోసం పోస్టాఫీసును నెలకొల్పారు. పిల్లలు హింసా మార్గాన్ని ఎంచుకోకుండా చదువు వైపు దృష్టి మరల్చేందుకు అప్పట్లోనే పాఠశాలను ఏర్పాటు చేశారు. నాడు నిర్మించిన భవనాలు గ్రామంలో నేటికీ చెక్కు చెదరలేదు. ఈ పాఠశాల నిర్మించి 150 సంవత్సరాలు గడుస్తున్నాయి.

**మహనీయులు చదివిన పాఠశాల**

దేశానికి, రాష్ట్రానికి సేవలందించిన ఎంతో మంది మహనీయులు మొగిలిగిద్దలో విద్యనభ్యసించారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన బూర్గుల రామకృష్ణారావు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్‌గా సేవలందించిన అన్నారం గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి, నేటి పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ వంటి వారే కాకుండా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, సినీ యాక్టర్లు బండ్ల గణేష్ లాంటి వారు కూడా ఈ గ్రామంలో చదువుకున్న వారిలో ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాం(1985)లో కొందుర్గును మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఆ సమయంలో మొగిలిగిద్దలోని పోలీస్‌స్టేషన్‌ను కొందుర్గుకు తరలించారు. సదరు భవనంలో తుర్రెబాజ్‌ఖాన్ పేరుతో మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయగా, పోస్టాఫీసు నేటికీ కొనసాగుతుంది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగిలిగిద్ద గ్రామానికి 150 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల కార్యక్రమానికి స్వయంగా వస్తుండడంతో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. నాడు టీఆర్ఎస్ ప్రభుత్వం మొగిలిగిద్దను మండలాన్ని చేయకుండా విస్మరించిన విషయాలను ఇప్పటికే ఎమ్మెల్యే శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈనెల 31న మొగిలిగిద్ద గ్రామానికి ముఖ్యమంత్రి వస్తున్నందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొగిలిగిద్ద మండల ఆవశ్యకత అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. గతంలో మొగిలిగిద్ద గ్రామాన్ని మండలం చేయాలని ఆందోళన జరిగినపుడు ఎమ్మెల్యే శంకర్ గ్రామస్థులకు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి 2014 నుండి 17 వరకు టీడీఎల్పీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన సమయంలో మొగిలిగిద్ద వాసులు ఆయనను ప్రత్యేకంగా కలుసుకొని మొగిలిగిద్దను మండలం చేయాల్సిందిగా అప్పట్లో వినతిపత్రం అందజేశారు. పాలమూరు జిల్లా బిడ్డగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తర్వాత మహబూబ్‌నగర్ నుండి మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావడంతో కొత్తసమీకరణలు అనుకూలిస్తున్నాయి.

## సాగు భూములకే రైతు భరోసా

### జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్



యాచారం రైతు వేదిక భవనంలో అధికారులతో జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్

**యాచారం, జనవరి 17, ప్రభాతవార్త** పంటలు పండించి సాగు చేసేభూములను గుర్తించి వారినే రైతు భరోసా లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు. శుక్రవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలోని తహసిల్దార్ కార్యాలయం మండల కేంద్రంలోని సాగర్ పై గల రైతువేదిక భవనంలో అధికారులతో రైతు భరోసాపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారుల నిర్దేశించి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలన్నీ అర్హులైన నిరుపేద లబ్ధిదారులకే చేరాల కృషి చేయాలన్నారు. గతంలో లా కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములను సాగు చేస్తున్న భూములను వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తిం చి నిర్దిష్టమైన సమాచారంతో లబ్ధిదారులు ఎంపిక చేయాలని ఆదేశించారు. మైనింగ్ కేటాయించిన భూములను, ప్రభుత్వం గుర్తించిన భూములు, హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీ భూములకు రైతు భరోసా రాదని తేల్చి చెప్పారు. అధికారులకు రైతులు సహకరించాలని సమన్వయంతోనే సమిష్టిగా పని జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, వ్యవ సాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం సుజాత,తాసిల్దార్ అయ్యప్ప, వ్యవసాయ శాఖ మండల అధికారి రవీనాథ్, రెవెన్యూ ఆర్ఐలు రామకృష్ణ, మురళి , వ్యవసాయ శాఖ ఏఈవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌కు ఘనస్వాగతం

### మొయినాబాద్‌లో స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



కేటిఆర్‌కు పుష్పగుచ్ఛంఇచ్చి స్వాగతం పలుకుతున్న దారెడ్డి శోభావెంకట్‌రెడ్డి

**మొయినాబాద్, జనవరి 17,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని, చేవెళ్ల నియోజకవర్గంలోని శాబాద్ మం డలంలో నిర్వహించిన రైతు ధర్నాకు ముఖ్యఅతిథిగా వెళ్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాదర్శి మాజి మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మొయినాబాద్ మండల చౌరస్తాలో మండల బిఆర్ఎస్ నాయకులు ఘణంగా స్వాగతం పలికా రు, రైతు ధర్నాకు వెళ్తున్న కేటిఆర్‌కు అడుగడుగునా జననీరాజనం పలికారు, హైద్రాబాద్ నుండి వయా మొయినా బాద్ వెళ్తుండగా ఫ్లేక్సీలు, కటౌట్‌లతో పూల మాలలు, పుష్పగుచ్చాలతో మం డల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు స్వాగతం పలికారు, శుక్రవారం చేవెళ్ల నియోజక వర్గంలోని శాబాద్ మండలంలో నిర్వహించిన రైతు ధర్నల పాల్గొనెందుకు వెళ్తుండగా చౌరస్తాలో దారెడ్డి శోభా వెంకట్ రెడ్డి, శాలువా, పూల బొకేతో కేటిఆర్ ను సాన్మనించారు, కేటిఆర్ చౌరస్తాలతో గులాబిమయమైంది, కేటిఆర్ రాకతో బీజాపూర్ రహదారి గులాబి కార్యకర్తలతో కిక్కిరిసింది, ఈ సందర్భంగా కేటిఆర్ చౌరస్తాలో ఉన్న జయశం కర్ విగ్రహనికి నివాళుఅర్పించారు,కేటిఆర్‌తో పాటు మాజి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు కింపల్లి అనంతరెడ్డి, మండల బిఆర్ఎస్ ఉపాధ్యాక్షులు జేవంత్, మాణిక్ రెడ్డి, రాఘవరెడ్డి, రాహుఫ్, దప్పురాజు, రవియాదవ్, అంజయ్య గౌడ్, శాబాద్ ప్రవీణ్, పూసల పర మేష్, మోత్కూపల్లి కిరణ్, మోత్కూపల్లి సునీల్ పాల్గొన్నారు,

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు నమూనాకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి
### పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు
### పారిశుధ్య కార్మికులకు మొదటి ప్రాధాన్యం

**ఇబ్రహీంపట్నం, జనవరి 17, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్లు వంద శాతం నిరుపేదలకే కేటాయిస్తామని.. అందులో మొదటి ప్రాధాన్యతగా పారిశుద్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి కార్యాలయంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని... పరదర్శకంగా ప్రతినిరుపేదకు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అధికారులు పారదర్శకంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పారిశుధ్య కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఒకపక్క గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ.. మరో పక్క హామీలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్పర్సన్ కప్పరి స్రవంతి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ చాంప్లా నాయక్, డిఈ సంపత్ కుమార్, ఏఈ రామచంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు రవీంద్ర సాగర్, అమరేందర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిభింభించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేధిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. స్టేజీని పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టరేట్‌ను, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని,కాచకొండ పోలీస్ అధికారికి సూచించారు. విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్‌రావును ఆదేశించారు. కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు పోరాటం ఆగదు

### మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్, పాల్గొన్న మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు

**షాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు అయ్యేంతవరకు టిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆపబోదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన రైతు ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తోపాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్ రెడ్డి, అంజయ్య యాదవ్ లతో కలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గ ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందన్నారు. నేటి వరకు రైతుబంధు ఒక్క పైసా విడుదల చేయలేదని, కెసిఆర్ రైతుల కోసం ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల నిర్మాణం, రైతుబంధు, రైతు బీమా వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. పెండింగ్ లో ఉన్న లక్ష్మీదేవి పల్లి ఒక్క రిజర్వా యర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిందన్నారు 6 గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చి సర్వేల పేరిట ప్రజల ఇళ్ల చుట్టూ అధికారులను తిప్పుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డి, నాగేందర్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డి సి ఎం ఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, క్యామ మల్లేష్, నాయకులు శుభప్రద్ పటేల్, దేశమళ్ళ ఆంజనేయులు, విజయ్ కుమార్, స్వప్న, అనంతరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, నర్సింగ్ రావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కేతన రమేష్, కవిత, నర్సింలు గౌడ్, వెంకట్ యాదవ్, నారాయణరెడ్డి, మద్దూరి పాండు, సూద యాదయ్య, రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సింలు, దర్శన్, సతీష్, బాల్ రాజ్, నర్సింహారెడ్డి, మధుకర్ రెడ్డి, ఇమ్రాన్, ఆరిఫ్, లక్ష్మయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

## సిపిఎం మహాసభలను విజయవంతం చేద్దాం

**కొమురవెల్లి, జనవరి 17, ప్రభాతవార్త :** ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం పార్టీ రాష్ట్ర నాల్గో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలో నిర్వహించే మహాసభలకు పార్టీ శ్రేణులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ నాయకులు తాడూరు రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, భక్కిల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, దాసరి చక్రపాణి, తకడపెల్లి శ్రీనివాస్, ఆరుట్ల రవీందర్, దాసరి బాలస్వామి, తాడూరి పరమేశ్వర్, తాడూరి మహేందర్, భరత్‌కుమార్, సత్తయ్య, కనకయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎంపి రఘునందర్‌రావు



మండల అధ్యక్షులను సన్మానించిన ఎంపి రఘునందన్‌రావు

**కొండపాక, జనవరి 17, భ్రాతవార్త :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు కార్యకర్తలకు సూచించారు. గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన పార్టీ అధ్యక్షులు ఆయనను కలిసిన సందర్భంగా కార్యకర్తలకు దిశనిర్దేం చేశారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పార్టీ మండల అధ్యక్షులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు నీల సత్యంముదిరాజ్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్, తుప్రాన్ పట్టణ అధ్యక్షుడు జానకిరామ్, మనోహరబాద్ అధ్యక్షుడు వెంకటేష్, గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు ఘన స్వాగతం

**సిద్దిపేట రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :**



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్కారిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం కంది పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించడానికి విచ్చేసిన రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు.

## పట్నం వారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**హుస్నాబాద్ ఎసిపి సతీష్**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న హుస్నాబాద్ ఎసిపి సతీష్

**కొమురవెల్లి, జనవరి 17, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 19న మొదటి ఆదివారం పట్నం వారంతో ప్రారంభం కానుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు హుస్నాబాద్ ఎసిపి సతీష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్వామి వారి దేవాలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సిపి డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట చేర్యాల సిఐ శీను, ఎస్ఐ రాజు,ఈవో రామాంజనేయులు, ఏఈవో శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, సతీష్ తదితరులు ఉన్నారు.

## మెదక్ ఎంపి రఘునందన్‌రావుకు ఆహ్వానం



మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు ఆహ్వానపత్రం అందిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, జనవరి 16, ప్రభాతవార్త:** ఆదివారం మండల పరిధి ఖాజాపూర్‌తండాలో నిర్వహించే గోదానం కార్యక్రమానికి హాజరుకావాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావుకు శుక్రవారం సానిక్షా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివనాయక్ ఆహ్వానపత్రం అందించారు. ఎంపి కార్యాలయంలో కలిసి ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా తండాలోని 20మంది రైతులకు ఆవులను అందిస్తున్నామని శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, జగన్, స్వాతి, దేవ్‌లు పాల్గొన్నారు.

# ప్రతి బ్యాంకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

### సిద్దిపేట ఎసిపి మధు



మాట్లాడుతున్న ఎసిపి మధు

**సిద్దిపేట అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త :** ప్రతి బ్యాంకు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిద్దిపేట ఎసిపి మధు సూచించారు.జిల్లా కేంద్రంలోని ఎసిపి కార్యాలయంలో శుక్రవారం సిద్దిపేట పరిసర ప్రాంతాల్లోని బ్యాంకు మేనేజర్లతో అంతర్గత భద్రత, ఎటిఎం భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంకు సెక్యూరిటి సిబ్బందిని 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. సిసి కెమెరాల పనితీరును ప్రతి రోజు పరిశీలించాలన్నారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అల్లారం సిస్టం పని చేసేలా చూసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం,డబ్బులు కాపాడడానికి సమన్వయంతో విధులునిర్వహించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగిన బాధితులకు డబ్బులు రిటన్ వచ్చే విధంగా సహకరించాలన్నారు. సైబర్ నేరాలలో బాధితుల అమౌంట్, ఓల్డ్ అయిన ఫ్రీజ్ అయినా బ్యాంకులో ఇన్వెస్టిగేషన్‌కు బ్యాంకు స్టేట్మెంట్ బేసిక్ వివరాలను బ్యాంకు అధికారులు త్వరగా ఇవ్వాలన్నారు. సమావేశంలో సీఐలు వాసుదేవారావు, ఉపేందర్, విద్యాసాగర్, శ్రీను, శ్రీనివాస్, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగరావు

**గుమ్మడిదల, జనవరి 17, ప్రభాతవార్త:**
ఆధునికయుగంలో తనదైన శైలిలో పాఠకులకు వినూత్నమైన అధునాతన పరికరాలు ఉపయోగించి చివరిగ్రామం వరకు దేశంలోని నలుమూలల జరిగే కార్యక్రమాలను అందరికీ చదువుకునేవిధంగా రాతద్వారా ముద్రించి దూసుకెళ్తున్న వార్త డైలీ న్యూస్‌పేపర్ 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు పుట్ల నర్సింగరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివ్యక్తి చదువుకోవడానికి అనుకూలంగా దేశంలో జరిగే ప్రతివిషయం పత్రికాపరంగా ముందుకు దూసుకొస్తున్న వార్త యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వార్త పత్రిక విలేకరి జీవరత్నం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురభి కుమార్‌గౌడ్, వినోద్, హాజాం, వీరస్వామి, శ్రావణ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కారం



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, జనవరి 17, ప్రభాతవార్త:**
దేశంలోని నలుమూలల జరిగే కార్యక్రమాలను అందరికీ తెలిసేవిధంగా దూసుకెళ్తున్న వార్త డైలీ న్యూస్‌పేపర్ 2025సంవత్సర నూతన క్యాలెండర్‌ను బిఆర్ఎస్ సీనియర్ నేత, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల వార్త పత్రిక విలేకరి జీవరత్నం, నాయకులు సూర్యనారాయణ, యాదగిరి, చందు చారి, జైపాల్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన జడ్పీ సిఈఓ



గోపన్‌పల్లిలో సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సిఈఓ జానకిరెడ్డి

**జహీరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలపరిధిలోని గోపన్‌పల్లిలో కొనసాగుతున్న రేషన్‌కార్డుల సర్వేను జడ్పీ సిఈఓ జానకిరెడ్డి శుక్రవారం ఎంపిడిఓ మహేష్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జానకిరెడ్డి ధరఖాస్తులు చేసుకున్నవారి ఇండ్లకు చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికి రేషన్‌కార్డులు అందుతాయని జానికిరెడ్డి హామీనిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ మహాసభలను విజయవంతం చేయాలి

**కంగ్టి, జనవరి 17, ప్రభాతవార్త:**
సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కంగ్టి మండలశాఖ కార్యదర్శి సంగ్రామ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం కార్మికుల పక్షాన, కర్షకుల పక్షాన ముందుండి పోరాడే ఏకైక పార్టీ అని కొనియాడారు. సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు నాలుగురోజుల పాటు సంగారెడ్డిజిల్లా కేంద్రంలో జరుగనున్నాయన్నారు. మొదటిరోజున బహిరంగ సభ ఉంటుందని ఈబహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ హాజరవుతున్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ మండలనాయకులు రాహుల్, సిపిఎం నాయకులు సతీష్, దేవిదాస్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## మెదక్ ఎంపిని కలిసిన చెప్యాల వెంకట్‌రెడ్డి



చెప్యాల వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపి రఘునందన్‌రావు

**గజ్వేల్, జనవరి 17, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన చెప్యాల వెంకట్‌రెడ్డి శుక్రవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావును కలిశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపి రఘునందన్‌రావు సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన చెప్యాల వెంకట్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. బిజెపి పార్టీలో అందరు కార్యకర్తలను కలుపుకొని పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల్లో కష్టపడి పనిచేసిన వారికే బిజెపి సీట్లు దక్కుతాయని, ప్రతి ఒక్కరూ గ్రామ గ్రామాన తిరిగి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఎంపిని కలిసిన వారిలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కొత్త పథకాలకు ముమ్మరంగా ఫీల్డ్ సర్వే నిర్వహణ

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శక సర్వే
సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి
గ్రామంలో సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 17, ప్రభాతవార్త:**
కొత్త పథకాలకు ముమ్మరంగా ఫీల్డ్ సర్వే నిర్వహణ చేస్తున్నామని ఈ మేరకు ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా పారదర్శకసర్వే చేస్తున్నామని పేర్కొంటూ ఈసర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజన పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చైతన్యపురి కాలనీ, నర్సాపూర్‌మండలం రెడ్డిపల్లిగ్రామంలో సర్వే తీరును పరిశీలించారు. నర్సాపూర్ మున్సిపాలిటీలోని చైతన్యపురికాలనీ వార్డ్ నెంబర్ 9 రేషన్‌కార్డు వెరిఫికేషన్, నర్సాపూర్‌మండలం రెడ్డిపల్లిలోని నాన్‌కల్టివేషన్ ల్యాండ్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రారంభించామని, ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులతో కలిసి సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతుభరోసా పథకం, అమలు చేస్తున్నామని రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతుభరోసాపథకానికి 12వేలు పెట్టుబడి సహాయం అందుతుందన్నారు. భూమిలేని వ్యవసాయకూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేల రూపాయలను అందించనున్నట్లు చెప్పారు. ఒక్కోవిడతకు 6వేలుచొప్పున రెండువిడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథ కాన్ని ప్రారంభించనుందని, చెప్పారు. అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలకు మొదటిప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన తయారు చేయాలన్నారు. అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న ఈసర్వే ప్రక్రియలో దారిద్ర్యరేఖదిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, ఫార్మ్‌లో క్రమపద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్‌రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బంది పెట్టొద్దు

**-బ్యాంక్ అధికారులతో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి**

**అల్లాదుర్గం, జనవరి 17, ప్రభాతవార్త:**
బ్యాంక్‌లకు చేరుకున్న రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బందులు కల్గించకుండా రైతులపనులు సకాలంలో ముగిసేలా బ్యాంక్ అధికారులు తమ వంతు సహకరించాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి సూచించారు. శుక్రవారం అల్లాదుర్గంలోని ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండలపరిధిలోని బహిరన్‌దిబ్బ రైతులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి దృష్టికి తీసుకురాగా శేషారెడ్డి బ్యాంక్‌కు చేరుకుని అధికారులను పలువిషయాలపై ప్రశ్నించారు. ఇకనుంచి అందరికి అన్నం పెట్టే అన్నదాతలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని బ్యాంక్ అధికారులకు



అధికారులతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిటివో కొండల్ రావు

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

### డిటిఓ కొండల్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని డిటిఓ కొండల్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని డిటిఓ కార్యాలయంలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా డిసిఎం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు, బిపి, షుగర్, కంటి, సాధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని డిటిఓ కొండల్‌రావు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఆరు నెలలకోమారు డ్రైవర్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్, కారు నడిపే సమయంలో సీటు బెల్టు విధిగా ధరించాలన్నారు. వాహనాన్ని బయటకు తీసే సమయంలో కండిషన్ సరిచూసుకోవడంతోపాటు కాగితాలను వెంట తెచ్చుకోవాలన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్, బీమా సౌకర్యం కలిగి ఉండాలన్నారు. మానవ తప్పిదం వలనే రోడ్డు ప్రమాదాలు జరుగతున్నా యని వాపోయారు.కార్యక్రమంలో ఎంవిఐ శంకర్‌నారాయణ, ఎఎంవిఐలు శ్రీకాంత్ రెడ్డి, నేహ, కానిస్టేబుళ్లు రవీందర్, విక్టోరియా, సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్‌మెంట్ వయస్సు పెంపును విరమించుకోవాలి

**కొండపాక, జనవరి 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచే అలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకొని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా అలోచించాలని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రభాను ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఆయన దుద్దెడలో విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పును మళ్లీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలనుకోవడం సరికాదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాల్సిందిపోయి ప్రభుత్వాలు తప్పుడు అలోచనాలు చేయడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. నిరుద్యోగులను మోసంచేస్తూ ఉద్యోగంలో ఉన్నవారిని ఇంక ఇంక కొనసాగించాలనే ఆలోచన అనాలోచిత చర్య అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సు 59 సంవత్సరాలుండగా 61 సంవత్సరాలకు పెంచి మోసం చేసందని, కాంగ్రెస్ ప్రభుత్వం 61గా ఉన్న పదవీ విరమణ వయస్సును 63కు పెంచాలనే ఆలోచన ఉద్యోగుల, నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతుందన్నారు. 30 నుండి 40 సంవత్సరాలు పని చేసినటువంటి ఉద్యోగులకు ఆర్థిక పరమైన ప్రయోజనాలు ఇవ్వడంలో వెనుకంజ వెయడం సరైంది కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవి విరమణ అలోచనను విరమించుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని అయన కోరారు.

## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిఈవో శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు జానర్ధన్‌రెడ్డి, బండి సమ్మయ్య, గోవర్ధన్‌రెడ్డి, మధు, తిరుపతి, రాంగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు న్యాయం జరిగేలా సర్వే



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త :** ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా సర్వేను నిర్వహిస్తున్నామని ఎడిఎ పద్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పెట్టుబడి సహాయం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంపై శుక్రవారం మండల పరిధిలోని పొన్నాలతోపాటు మరో రెండు గ్రామాలలో సర్వే నిర్వహించారు. గ్రామాలలో పర్యటించి రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు,నిరుపయోగంగా ఉన్న భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేలో తహసీల్దార్ సలీం, ఆర్ఐ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి గీత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, జనవరి 17, ప్రభాతవార్త:** మండలపరిధిలోని బేగంపేట గ్రామానికిచెందిన బిఆర్ఎస్ యువజననాయకుడు కొరివి తిరుపతి కుమార్తెకు, అదేగ్రామానికిచెందిన గ్రామశాఖ అధ్యక్షులు మామిడి లక్ష్మణ్, కల్లెపల్లి గ్రామానికిచెందిన మామిడి తిరుపతిలు పలుకారణాలతో గాయాల పాలవడంతో బాధితులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గుండారం గ్రామానికిచెందిన పరకాల లక్ష్మీనర్సయ్య, గైని వజ్రవ్వలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, రాజయ్య,సంజీవరెడ్డి తిరుపతిరెడ్డి, శేఖర్‌బాబు, మోహన్, రాములు, నరేష్‌గౌడ్, సుదర్శన్, రాజు, చిన్న శ్రీనివాస్, చిన్న రాజయ్య, రాములు, మహేష్ పాల్గొన్నారు.

## సంకష్టహర చతుర్థి పూజలు

**గజ్వేల్, జనవరి 17 (ప్రభాతవార్త):** సంకష్టహర చతుర్థి పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్‌లోని వినాయకమందిరంలో శుక్రవారం గ్రామానికిచెందిన దువ్వల స్వప్న బిక్షపతియాదవ్ దంపతుల ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక అలంకరణచేసి విశేషపూజలు నిర్వహించారు. సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ప్రతి నెల సంకష్టహర చతుర్థిన పూజలు, అన్నదాన కార్యక్రమం ఉంటుందని సంకష్టహర చతుర్థి నిర్వాహకులు పేర్కొన్నారు. ఈపూజా కార్యక్రమంలో కుర్రె సాయిరెడ్డి, ప్రొద్దుటూరి నరేందర్, కుర్రె కరుణాకర్‌రెడ్డి, పూదరి నర్సింలు, డాక్టర్ ఎల్లేశం, కుర్రె మహేందర్‌రెడ్డి, ఎల్ల వెంకటేశం, కుర్రె అంతిరెడ్డి, గోపిశెట్టి రవికుమార్, దువ్వల ఎల్లేశ్‌యాదవ్, ఎల్ల శ్రీనివాస్, దువ్వల శ్రీనివాస్‌యాదవ్, చంద రమేష్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.



దువ్వల స్వప్న బిక్షపతి దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

## నేత్రపర్వంగా వరసిద్ధివినాయక జయంతి ఉత్సవాలు



వరసిద్ధివినాయక ఆలయంలో గణేష మూలమంత్ర హోమాల దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 17, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని హద్నూర్ గ్రామశివారులోని స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో శుక్రవారం 225వ జయంతి ఉత్సవాలు నేత్రపర్వంగా ముగిసాయి. ఆలయంలో ఉదయం స్వామివారికి చందన లేపనం చేసి రంగురంగుల పూలు, గరికతో అందంగా అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు చేశారు. జయంతి ఉత్సవాలకు హద్నూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలైన గుంజోటి, మల్కన్‌పాడ్, న్యాల్‌కల్, రుక్మాపూర్, ముంగి, జహీరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్‌లు సామల ఉమారాచన్న, మాతంశెట్టి వీరమణి రాజ్‌కుమార్, మండల బ్రహ్మణసంఘం అధ్యక్షులు జగదీష్‌కుల్‌కర్ణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సర్వే నిర్వహించిన అధికారులు



సర్వే నిర్వహిస్తున్న మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ

**న్యాల్‌కల్, జనవరి 17, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను (రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా) అర్హులైనవారికి అందించేందుకు మండలంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ ఆధ్వర్యంలో వ్యవసాయానికి యోగ్యంలేని భూములపై శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈనెల 16నుంచి ప్రారంభమైన సర్వే 20వ తారీఖు వరకు మండలంలోని అన్నిగ్రామాల్లో నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని హద్నూర్, ఖలీల్‌పూర్, కల్బేమల్, హుసెల్లి, మిర్జాపూర్(ఎన్), డప్పూర్, చాల్కి, హుమ్నాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం సర్వే నిర్వహించారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జనవరి 17, ప్రభాతవార్త:**
హైద్రాబాద్‌లోని గచ్చిబౌలిలోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ శుక్రవారం అభివృద్ధి పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ డివిజన్‌పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండేమార్కెట్ వద్ద నిర్మిస్తున్న బాలవిహార్ పార్కులో మిగిలిపోయిన పనుల గురించి పరిశీలించాలని కమిషనర్ దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి వచ్చే వారంలో పరిశీలిస్తానని హామీ ఇచ్చారన్నారు. అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయిస్తామన్నారన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

-బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్



నిరసన వ్యక్తం చేస్తున్న బిఎస్‌పి నాయకుల దృశ్యం

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:**
దేశస్వాతంత్ర్యం కోసం పోరాటాలు నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధులను కించపరచేలా మాట్లాడిన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై దేశద్రోహం కేసునమోదు చేయాలని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్‌చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఇటీవల స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులను మోహన్‌భగవత్ కించపరచేలా మాట్లాడిన తీరుపై తమ పార్టీ నాయకులతో కలసి నిరసన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ దేగల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, సుధాకర్, శ్రీనివాస్‌తోపాటు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన ఆర్‌డిఓ

**నాగల్‌గిద్ద, జనవరి 17, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మోర్గిగ్రామంలో కొనసాగుతున్న రైతుభరోసా సర్వేను శుక్రవారం ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్‌డిఓ అశోక్‌చక్రవర్తి మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ శివకృష్ణ, ఏఈఓ మహిపాల్ తదితరులు ఉన్నారు.



మోర్గిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి

# పాత పంటలతో ఆరోగ్యకరమైన జీవనం

-రైతులకు డిడిఎస్ మహిళాసంఘాల పిలుపు



గుంజోటిలో ఎడ్లబండ్లకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళా రైతులు

**న్యాల్‌కల్, జనవరి 17, ప్రభాతవార్త:**
డెక్కన్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాతపంటల జాతరను శుక్రవారం మండల పరిధిలోని హుసెల్లి, గుంజోటిగ్రామాల్లో నిర్వహించారు. పాతపంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లను గ్రామమహిళలు, మహిళారైతులు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లోని పురవీధుల గుండా కోలాటాలు ఆడుతూ, జానపదగేయాలు ఆలపిస్తూ నిర్వహించిన ఊరేగింపు ఆకట్టుకుంది. ఈసందర్భంగా డిడిఎస్ చుక్కమ్మ మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పాత పంటలను పండించి అందరు ఆరోగ్యంగా ఉండేందుకు పాత పంటల భోజనాన్ని ఆరగించాలని సూచించారు. పోషక విలువలు గల సజ్జలు, కొర్రలు, సామలు, జొన్నల వంటకాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. డిడిఎస్-కెవికె మట్టి పరీక్షల నిపుణులు శ్రీస్వామి మాట్లాడుతూ భూమిలో ఎక్కువ రసాయన ఎరువులు వాడటంతో భూసారం దెబ్బతింటుందని, పంటలు సైతం కలుషితం అవుతాయని అందుకు సేంద్రియ ఎరువులతో పంటలను పండించుకోవాలని సూచించారు. మహిళా సంఘం బాధ్యురాలు నర్సమ్మ మాట్లాడుతూ మహిళా సంఘాల వద్ద అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంటాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో జాతర కో-ఆర్డినేటర్ మంజుల, వినయ్‌కుమార్, డిడిఎస్ సిబ్బంది జనలర్ నర్సమ్మ, అల్గోల్ నర్సమ్మ, చుక్కమ్మ, విజయలక్ష్మి, చిన్న నర్సమ్మ, శ్రీలయ, బాలయ్య, ప్రహ్లద్ తదితరులు పాల్గొన్నారు.

## కాయితంపల్లిలో అధికారుల సర్వే



కాయితంపల్లిలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

**అల్లాదుర్గం, జనవరి 17, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం అర్హులైనవారికి సంక్షేమపథకాలను అందించేందుకు ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి గ్రామసభల్లో అర్హులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈనెల 20వ తారీఖు వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి 21 నుంచి 25వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ తెలిపారు. ఇందులో బాగంగా శుక్రవారం మండలపరిధిలోని కాయితంపల్లిగ్రామంలో రైతుభరోసా ఫీల్డ్ సర్వేను ప్రారంభించారు. సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం అందించేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడంతో సాగుభూమి వివరాలకై సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని మహ్మదాపూర్, కాయిదంపల్లి, బహిరన్‌దిబ్బ, సీతానగర్, వెంకట్‌పేట్, చేవెళ్ల, రెడ్డిపల్లి, చిల్వర గ్రామాల్లో సర్వే పూర్తిచేసినట్లు కరుణాకర్ వివరించారు. జనవరి 26వ తారీఖున అర్హులైన రైతుల బ్యాంక్‌ఖాతాల్లో రైతుభరోసా డబ్బులను క్రెడిట్ చేయనున్నట్లు కరుణాకర్ వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.మల్లయ్య, అధికారులు ఎ.సందీప్, నవీనాకుమార్, విఠల్‌రావు, అమ్నల్, రాజు, పి.శరనప్ప, ఎస్.స్వర్ణలత, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 17, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మకమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు వార్డు కౌన్సిలర్లు, అధికారులు, ఇందిరమ్మకమిటీ సభ్యులు నిర్వహించే వార్డు సమావేశాల్లో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డులు అందేవిధంగా కృషిచేయాలని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోనివారు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పద్మ, గోవిందరవి, దొడ్డి శ్రీనివాస్, సరోజన, రత్నమాల, రాజు, హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, మ్యాదర బోయిన వేణుయాదవ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**అల్లాదుర్గం, జనవరి 17, ప్రభాతవార్త:**
అనారోగ్యానికి గురైన మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 38 మంది కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుకునేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ సహకారంతో మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు చెన్నప్ప, చంద్రశేఖర్, ప్రభు, సదానందం, విఠల్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, సురేష్, బేతయ్య, విఠల్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంకండి



మాట్లాడుతున్న సగరసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్‌సగర

**పాపన్నపేట, జనవరి 17, ప్రభాతవార్త:**
రాబోయే స్థానికసంస్థల ఎన్నికలలో పోటీచేసేందుకు సగరులు సమాయత్తం కావాలని తెలంగాణ సగరసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్‌సగర పిలుపునిచ్చారు. మెదక్‌జిల్లా సగరసంఘం కార్యవర్గ విస్తరణ సమావేశం శుక్రవారం ఏడుపాయల శ్రీవనదుర్గామాత ఆలయసమీపంలో జరిగింది. సగరసంఘం జిల్లా అధ్యక్షులు సందిల సాయిలుసగర అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శేఖర్‌సగర మాట్లాడుతూ రాజకీయంగా ముందడుగు వేయనంతకాలం ఆర్థికంగావెనుకబాటుకు లోనవుతూనే ఉంటామని తెలిపారు. రాజకీయంగా మొదటి అడుగు స్థానికసంస్థల ఎన్నికలేనని, జిల్లాలో సగరులు ఉన్న ప్రతిగ్రామంలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, ఎంపిటీసీలుగా, జడ్పీటీసీలుగా, మున్సిపాలిటీలలో కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా తప్పకుండా పోటీచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసారి స్థానికసంస్థల ఎన్నికలలో సగరులకు అవకాశం కల్పించేపార్టీలకే భవిష్యత్తులో తమమద్దతు ఉంటుందని, తమను విస్మరించే పార్టీలను భవిష్యత్తులో ఓడించడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కాగా జిల్లాలో 21మందితో కార్యవర్గ విస్తరణ చేపట్టారు. అనంతరం సగరసంఘం రాష్ట్రకమిటీ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సంయుక్తకార్యదర్శి మర్కు దత్తాద్రిసగర, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు బంగారి అంజనేయులుసగర, కల్లెట్ల రవీందర్‌సగర, జిల్లా ప్రధానకార్యదర్శి మర్కు నగేష్‌సగర, కోశాధికారి ద్యావ బాలకిషన్ సగర, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారపు యాదగిరిసగరతోపాటు పలువురు ఈసమావేశంలో పాల్గొన్నారు.

## సిపిఎం మహాసభలు విజయవంతం చేయాలి

-సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 17, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లాకేంద్రంలో ఈనెల 25 నుండి నిర్వహించనున్న సిపిఎం పార్టీ 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎంపార్టీ మెదక్‌జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి పిలుపునిచ్చారు. శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీలోని పార్టీకార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదప్రజల కోసం, కార్మికుల కోసం భవిష్యత్తులో ఎలా పోరాటంచేయాలో తెలిపేందుకు గాను ఈనెల 25 నుండి 28 వరకు మూడురోజుల పాటు నిర్వహించే సిపిఎం పార్టీ మహాసభలకు కార్మిక, కర్షక, నిరుద్యోగులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా రైతులకు రుణమాఫీ అని కేవలం పత్రికలలో ప్రకటనలే గానీ రైతులకు పూర్తిస్థాయిలో మాఫీ కాలేదన్నారు. కిందిస్థాయి కార్మికులకు వేతనాలు పెంచుతామని చెప్పారు. కానీ పెంచడం మాత్రం జరగడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రామాయంపేట విషయానికి వస్తే బైపాస్‌రోడ్డు విషయంలో రైతులు భోరున విలపిస్తున్నారని, ఇప్పటికే వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, బైపాస్‌రోడ్డు ఏర్పాటైతే పూర్తిస్థాయిలో వ్యాపారాలు జరగక, వ్యాపారస్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈవిషయంలో వ్యాపారస్థులు రామాయంపేట బందును కూడా చేపట్టారని, వారికి తమ సిపిఎం పార్టీ పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కవిత పాల్గొన్నారు.

# ఆర్టీసిలో మహాలక్ష్మి పథకంతో ఆటోడ్రైవర్ల బతుకులు ఆగం

భారతీయ ప్రతిరక్ష ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ సంఘ్
జాతీయ ప్రధాన కార్యదర్శి ఆలూరి రవిశంకర్



ఆటోడ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరి రవిశంకర్

**జోగిపేట, జనవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణలో ఆర్టీసిలో అమలుచేస్తున్న మహాలక్ష్మి పథకంతో ఆటోడ్రైవర్ల కుటుంబాలు ఆగమయ్యాయని, కుటుంబాలు పోషించుకోలేక వారి బ్రతుకులు రోడ్డున పడుతున్నాయని భారతీయ ప్రతిరక్ష ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్‌సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆలూరి రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జోగిపేట బస్టాండుముందర ఆటోడ్రైవర్ల బిఎంఎస్ యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నదని, ఈ పరిస్థితిని అర్థంచేసుకొని తెలంగాణప్రభుత్వం ఆటోడ్రైవర్ల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన చర్యలుచేపట్టాలని ఆయనకోరారు. ఆటోరంగంలో ఉన్న వర్క్‌షాప్ కార్మికులకుకూడా పనులులేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చినహామీల్లో ఏ ఒక్కటీ నెరవేరలేదని, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్‌ప్రభుత్వం ఆటోడ్రైవర్లను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. స్వార్థ రాజకీయాల కోసం ఉచితాలు ఇవ్వటంవల్ల మనుగడ ప్రశ్నార్థకమౌతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి, అసంఘటితరంగాన్ని ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. ఆటోడ్రైవర్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంవహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హబీబ్, జిహెచ్‌ఎంసి నాయకులు శంకర్, జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మొగులయ్య, నాయకులు తాజుద్దీన్, నఫీజ్, ప్రభు, రాములు, రమేష్, జాఫర్ పాల్గొన్నారు.

## దుబ్బక మహేష్‌ను పరామర్శించిన ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 17, ప్రభాతవార్త:**
జిన్నారం మండలం మధిర గ్రామం పెద్దమ్మ గూడెంకు చెందిన ఆత్మ కమిటి డైరెక్టర్ దుబ్బక మహేష్ యాదవ్ తండ్రి దుబ్బక యాదయ్య ఇటీవల అనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి శుక్రవారం పెద్దమ్మగూడెంకు చేరుకుని మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఆర్‌ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ఆదర్శరెడ్డి మహేష్‌కు బరోసా కల్పించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు సింహరెడ్డి, మంద రమేష్, శ్రీనివాస్‌గౌడ్, ఇదిగాని మల్లేష్, ఏలేశ్, బాలేష్ పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, జనవరి 17, ప్రభాతవార్త:**
రోడ్డుప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న మండలపరిధిలోని ఎల్గోయి గ్రామానికిచెందిన బాబ్జి గోవింద్‌ను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించి ధైర్యం నూరిపోశారు. మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ విఠల్‌రావుపాటిల్, నాయకులు రాజేందర్‌రావు, గణపతిరావు, హరికృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం చేయూత

-ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ

**బెజ్జంకి, జనవరి 17, ప్రభాతవార్త:**
మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చేయూతనందిస్తూ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పోతారం, చీలాపూర్, చీలాపూర్‌పల్లి, గుండారంగ్రామాలలో పర్యటించి సిసి రోడ్డు, అంగన్‌వాడీ భవననిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలకేంద్రంలోని ఎండిడిఓ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళాశక్తి సహకారంతో ఏర్పాటుచేసిన క్యాంటీన్‌ను ప్రారంభించి మాట్లాడారు. మహిళలు అన్నిరంగాలల్లో ఎదగాలని ప్రభుత్వం మహిళాభివృద్ధికి ఎన్నోరకాల పథకాలతో సహాయసహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతనకమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన ఆలయ నూతనకమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్‌యాదవ్, కమిటీసభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు జయదేవ్ అర్యా, కర్ణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, విశ్వానాథశర్మ, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్‌చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, అక్కరవేణి పోచయ్య, బైరీ సంతోష్, పులి సంతోష్‌గౌడ్, గూడెల్లి శ్రీకాంత్, చెట్టి రాజు, మచ్చకుమార్, మాంకాళి ప్రవీణ్, శానగొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొమురవెల్లి, జనవరి 17, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఐనాపూర్ గ్రామానికిచెందిన రుద్రారపు యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందడడంతో బాధిత కుటుంబీకులను బిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధితకుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మెరుగు కృష్ణ, రసులాబాద్ మాజీసర్పంచ్ స్వామిగౌడ్, బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు బూరుగు స్వామిగౌడ్, శీను, రాజు, ప్రభాకర్, సత్తయ్య, శ్రీనివాస్, అశోక్, ఐలేని ఎల్లయ్య, కనకయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించిన మిత్రమండలి

**హుస్నాబాద్‌రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:**
పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు హుస్నాబాద్ మిత్రమండలి 87బృందం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష సామగ్రిని వితరణ చేశారు. ఈసందర్భంగా రెండుపాఠశాలల్లో ఉన్న 110మంది విద్యార్థులకు రూ.11వేల విలువగల పరీక్ష సామగ్రి ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, జామెట్రీ బాక్సులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, వాసుదేవరెడ్డిలకు అందజేయగా మిత్రమండలి సభ్యులకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలుతెలిపి అభినందించారు. కార్యక్రమంలో మిత్రమండలి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యక్షులు అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి దొడ్డి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రాజు, కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్, రాజేశం, వెంకటరమణారెడ్డి, భాస్కర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ గృహాన్ని పరిశీలించిన పిడి



మోడల్ ఇంటినిర్మాణాన్ని పరిశీలిస్తున్న హౌజింగ్ పిడి సంగారెడ్డి

**న్యాల్‌కల్, జనవరి 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని శుక్రవారం గృహ నిర్మాణ శాఖ సంగారెడ్డి ప్రాజెక్టు డైరెక్టర్ చలపతిరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్, న్యాల్‌కల్ సొసైటీ అధ్యక్షులు సిద్ధిలింగయ్యస్వామి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, హౌజింగ్ ఏఈ మాధవరెడ్డి, ఎంపిఓ సురేష్ తదితరులు ఉన్నారు.

## అల్లాదుర్గంలో మాదిగల ధర్మయుద్ధ ర్యాలీ

-మద్దతు పలికిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



మాదిగల ధర్మయుద్ధ ర్యాలీకి
మద్దతు పలుకుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి

**అల్లాదుర్గం, జనవరి 17, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శుక్రవారం మాదిగల ధర్మయుద్ధ ర్యాలీని జూనియర్ కళాశాల నుంచి మండలపరిషత్ కార్యాలయం వరకు నిర్వహించారు. మాదిగలు నిర్వహించిన ర్యాలీకి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ కార్యక్రమానికి వెయ్యిగొంతులు-లక్షడప్పులు మహాకళాప్రదర్శన రాష్ట్ర కో-ఆర్డినేటర్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి ప్రముఖ కవి, రచయిత డప్పోల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైద్రాబాద్‌లో నిర్వహించే ఈకార్యక్రమాన్ని జయ ప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో నక్కసూర్యకుమార్, బసన్నగారి బలరాం, బాలకృష్ణన్, పల్లెగడ్డ నర్సింలు, కాశపాక ఇమ్మయ్య, పోచయ్య, డప్పు దుర్గయ్య, డప్పు రాజు, బసన్నగారి రమేష్, తర్లపల్లి రాజు, మాణిక్యం, బాబు, దుర్గయ్య, శంకర్, శివకుమార్, నరసింహులు, మచ్చేందర్, పెద్దాపురం మొగులయ్య, చిల్వర్ రవి, అశోక్ లింగయ్య, రెడ్డిపల్లి భూమయ్య, సాయిలు, భూమయ్య పెద్దాపూర్, ముప్పరం రాజు, అప్పాజీపల్లి సంగయ్య, బెడ బుడగ జంగం పాపయ్య సిద్దులు పాల్గొన్నారు.